జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 14-4-2025 పేజీలు : 5

## గింజ కటింగ్ లేకుండా వరి కొనుగోలుచేస్తాం

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

2 లో..



### మంత్రుల నిర్ణయమే కీలకం

ఉమ్మడి జిల్లా పరిధి నుంచి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రులుగా ఉండడంతో వీరి నిర్ణయం, మద్దతు అధ్యక్ష పదవి ఎంపికలో కీలకం కానున్నది. ఈ ఇద్దరు మంత్రులు ఉత్తర, దక్షిణ ధృవాలుగా ఉంటూ ఎవరి దారి వారిదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. దీంతో ఏకాభిప్రాయం సాధ్యం కాక అధ్యక్షుని ఎంపిక ఆలస్యం అవుతున్నదని ప్రచారం జరుగుతున్నది. పదవిని ఆశిస్తున్న వారిలో ఈ ఇద్దరు నేతలు తమకు విధేయులు ఎవరన్న విషయానికే ప్రాధాన్యం ఇస్తుండడంతో ఒకరు సూచించే అభ్యర్థి మరొకరికి నచ్చని పరిస్థితి ఏర్పడింది. ఆశావహులు కూడా రెండు వర్గాలుగా చీలిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా అధ్యక్షుడి ఎంపిక ఆ పార్టీ అధిష్ఠానానికి చిక్కుముడిగా మారింది.

### కాంగ్రెస్‌లో పోటాపోటీ

అధికార కాంగ్రెస్ పార్టీలో జాతీయ నాయకత్వం క్షేత్ర స్థాయిలో పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీ జిల్లా అధ్యక్షులే ఇక ముందు అన్ని వ్యవహారాల్లో కీలక పాత్ర వహిస్తారని పేర్కొన్నది. దీంతో జిల్లా అధ్యక్ష పదవికి పోటీ పెరిగింది. అధికార పదవుల్లో ఉన్నవారు సైతం పార్టీ కార్యాలయానికి రావాలని, పార్టీ నాయకత్వంతో సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని అధిష్ఠానం చెప్పడంతో జిల్లా అధ్యక్ష పదవులు ఇప్పుడు ఆ పార్టీలో కీలకమయ్యాయి. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడిగా మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడిని నియమించాలని పార్టీ భావిస్తున్నది. అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్, సుడా చైర్మన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రస్తుత జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు అంజన్‌కుమార్, నగర మాజీ అధ్యక్షుడు ఆకారపు భాస్కర్‌రెడ్డి, హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున రాజేందర్ పోటీ పడుతున్నారు.

# జిల్లా అధ్యక్షులెవరు

- ఎటూ తేల్చని కాంగ్రెస్, బీజేపీ
- తర్జనభర్జన పడుతున్న అధిష్ఠానాలు
- నాయకులు, కార్యకర్తల్లో గందరగోళం



కరీంనగర్ : జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ తమ జిల్లా శాఖ అధ్యక్షులెవరో తేల్చడంలో తర్జనభర్జన పడుతున్నాయి. రోజులు గడిచినా కొద్ది ఈ వ్యవహారం జఠిలమవుతూ ఆ పార్టీల రాష్ట్ర నేతలకు తలనొప్పి కలిగిస్తున్నది. కాంగ్రెస్‌లో ఆశావహుల సంఖ్య పెరిగిపోతుంటే బీజేపీలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అనుచరవర్గంలోనే పోటీ నెలకొంది. దీంతో ఎవరిని ఎంపిక చేయాలో తేల్చుకోలేకపోతున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులెవరవుతున్నారో తెలియక ఆయా పార్టీల శ్రేణుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటున్నది. జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం తర్వాత తమకు పార్టీ పదవులు దక్కుతాయనుకుంటున్న వారి ఆశలు రోజురోజుకు నీరుగారిపోతున్నాయి.



## జూబ్లినగర్‌లో గావ్.. చలో అభియాన్ కార్యక్రమం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరు

3 లో..



కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 13,ప్రజాజ్యోతి:

బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్ 84వ బూత్ లో ఆదివారం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు,

## హక్కుల సాధనతోపాటు.. బాధ్యతలు నెరవేర్చాలి

3

- మానవ మేథస్సుకు పదును పెట్టాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# గింజ కటింగ్ లేకుండా వరి కొనుగోలు చేస్తాంగత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వం

**చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ కాలువ నీరు అందించాం**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీ రాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13:** రైతులు కట్టించి పండించిన వరి పంట గింజ కటింగ్ కాకుండా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మడిపల్లి కాలనీ ఆశాన్న పల్లె అంకంపల్లి పెగడపల్లి ఉషన్నపల్లె గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులు పండించిన వరి కోతలతో రైతులను ఆర్థికంగా నట్టేట ముంచిందని విమర్శించారు ఎస్సారెస్పీ కాలువల గుండా చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేసి రైతుల పంటలను కాపాడమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏమేమో మాట్లాడుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య మాజీ



ఎంపీటీసీ రావి సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు దాసరి నరేందర్ కొత్తూరి మొండయ్య దాగేటి రామచంద్రం రాజశేఖర్ సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రమణీయం...రథోత్సవం

**-రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట-భక్తజనంతో పులకించిన మామిడిపల్లి**



**కోనరావుపేట, ఏప్రిల్ 13:(ప్రజాజ్యోతి ):** న్యూస్ వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన ూమిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ఘట్టమైన రథోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. ఆదివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా రథోత్సవం నిర్వహించగా రాములగుట్ట భక్తజనంతో పులకించిపోయింది. భక్తుల జేజేలు, జయజయ ధ్వానాల మధ్య రామనామస్మరణ మార్మోగింది. యాజ్ఞచార్యులు మరిగంటి రామగోపాలచార్యులు, అర్చకులు కృష్ణ, లక్ష్మణ్‌లు వేకువజామునే స్వామివారిని మేల్కోల్పి ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలకంరించారు. అనంతరం సుందరాంగుడు రామయ్యను, ముగ్ధ మోహనురాలు సీతమ్మను పల్లకీలో తీసుకువెళ్లి రంగురంగుల పూలతో ముస్తాబు చేసిన రథంపై ఆశీనులు చేశారు. వివిధ గ్రామాల నుండి అశేషంగా తరలివచ్చిన భక్త జనవహిని రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకొని అనాధిగా వస్తున్న ఆచారంలో భాగంగా రూపాయి పెట్టి స్వామివారికి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయం నుంచి గుంటి హనుమాన్ దేవాలయం వరకు రథాన్ని లాగుతూ డీజే పాటలు, యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు, శ్రీరామంజనేయ దీక్షాపరుల భజనల సంకీర్తనలతో తరలివెళ్లి అత్యంత వైభవోపేతంగా అపురూప రథోత్స ఘట్టాన్ని ింంచారు. సాయంత్రం వేళలో పుష్పయాగం నిర్వహించి ఉత్సమూర్తులను రాములగుట్టపైకి తీసుకువెళ్లి ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలను ముగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, శ్రీరామంజనేయ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.




# స్వామి మాస్ట సంగం రాష్ట్ర అధ్యక్షుడు కావడం ఆనందంగా ఉంది

**-మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన్న స్వామి మాస్టర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఆశించదగ్గ దని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల సింగిల్ విండో కార్యాలయంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజనవేన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి సి ఈ ఓ శ్రీనివాస్ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం గౌడ్ మాజీ ఎంపిటిసి రావి సదానందం మాజీ సర్పంచులు ఆరేళ్ల రమేష్ మాదాసి సతీష్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు దాసరి నరేందర్ దాగేటి రామచంద్రం మెట్టు శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్13(ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి తాజా మాజీ సర్పంచ్ మూగల పరశురాములు - పద్మ దంపతుల కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్ తో మడిపల్లి లో జరుగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, తొర్నె సంతోష్, మాసాడి కిషన్ రావు, వడ్లూరి రాములు, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి ప్రమాద బీమా లక్ష రూపాయల చెక్కు అందజేత

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె గ్రామానికి చెందిన పెండ్లి సంపత్ గత సంవత్సరం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు మృతుని భార్య అనే సూర్యకు ప్రమాద బీ మా పథకంలో మంజూరైన రూపాయలు లక్ష చెక్కును ఆదివారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి జంగ శ్రీనివాస్ రెడ్డి మాదాసి సతీష్ సదయ్య సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు అజరామరం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని , ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకిచేసినసేవలు అజరామర మని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఆదివారం రామ గుండం పారిశ్రామిక ప్రాంతంలో శ్రీపాద రావు వర్ధంతినిఘనంగా నిర్వహించారు. గోదావరిఖని బస్టాండ్ ఎదుట గల శ్రీపాదరావు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శ్రీపాద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద వేశారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి శ్రీపాదరావు అని,ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలుచిరస్థాయిగా నిలుస్తాయన్నారు.శ్రీపాదరావు ఆశయలకనుగుణంగా ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలన్నారు.

# జూబ్లినగర్‌లో గావ్ చలో అభియాన్ కార్యక్రమం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరు

కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 13,ప్రజాజ్యోతి: బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్ 84వ బూత్ లో ఆదివారం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు,గ్రామంలో పర్యటిస్తూ కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానికులతో పలు పథకాల అమలు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని 80కోట్ల మంది పేదలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని తెలిపారు.దేశంలోని 25కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయటపడేయడంతో పాటు 4కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించి వారి కలలను సాకారం చేశారన్నారు.మరో 3కోట్ల ఇండ్లకు శ్రీకారం చుట్టడంతో పాటు దేశవ్యాప్తంగా 30కోట్ల టాయిలెట్లు నిర్మించి 12కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారని పేర్కొన్నారు,కేంద్ర ప్రభుత్వం పేదల గురించి ఆలోచించి ఇంత చేస్తుంటే పేదలకు ఇండ్లు రాకుండా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకున్నదని అన్నారు,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నరలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కట్టించకుండా పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు.ప్రతి పేదకు రూ.37లు ఖర్చు పెట్టి మోదీ ప్రభుత్వం రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తుంటే కనీసం ప్రధాని



ఫోటో కూడా పెట్టకపోవడం దారుణమని అన్నారు,గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం పూర్తిగా మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులతో జరుగుతున్నదేనని మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే,రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాలతో కాలం వెల్లదీస్తోందన్నారు. ఆరు గ్యారెంటీల దగ్గరి నుండి ప్రతి హామీని తుంగలో తొక్కింది వాస్తవం అన్నారు.తెలంగాణలోని ప్రతి పౌరుడు మోదీ చేస్తున్న మంచిని రేవంత్ చేస్తున్న మోసాన్ని గుర్తించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెటిసంతోష్‌కుమార్,గ్రామనాయకులురాజిరెడ్డి,సంజీవ్,రమేష్,రాజా శేఖర్,నాగరాజు,శ్రీనివాసు,అంజి,రాజేశం,శ్రీకాంత్, అజయ్,రవి,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనతోపాటు బాధ్యతలు నెరవేర్చాలి

మానవ మేధస్సుకు పదును పెట్టాలి- విద్యార్థులకు చదువే ఆయుధం

సెమినార్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి): హక్కుల సాధనతో పాటు దేశ పౌరులుగా బాధ్యతను కూడా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు అనే అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అందుకు చదువు అనే ఆయుధాన్ని స్వీకరించాలని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయులంతా ఉన్నత విద్య అభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి హక్కులు గుర్తుంటాయని, ఆ హక్కుల సాధనకు పోరాడుతారని తెలిపారు. అదేవిధంగా దేశ పౌరుడుగా ప్రతి ఒక్కరూ తన బాధ్యతను కూడా నెరవేర్చాలని సూచించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలో నాటుకు పోయిన తరతరాల మూఢాచారాలను తొలగించారని అన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకుంటూనే మానవమేధస్సుకు పదును పెట్టాలని సూచించారు. సమాజ సేవలో నేటి యువత తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నిత్యం పుస్తక పఠనం చేస్తూనే, వివిధ రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా మహనీయుల చరిత్రను తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు మార్గాలను భవిష్యత్తు తరాలు అనుసరిస్తాయని విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతిని ఒక ఉద్యమంలా చేస్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గత చరిత్ర తెలుస్తుందని అన్నారు. మహనీయులు అందించిన ఫలాలను సద్వినియోగం చేసుకొని విద్యా ఉపాధి రంగాల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. గంగాధర ఎంపీడీవో దాముని రాము మాట్లాడుతూ దేశంలోని అసమానతలను,రుగ్మతలను రూపుమాపేందుకు, భావి భారత నిర్మాణానికి ప్రణాళికలు రచించిన సమతామూర్తులని ఎప్పటికీ మరువరాదని అన్నారు. మహిళ సాధికారతే దేశ అభివృద్ధిగా చెప్పిన మహనీయుల బాటలో నడవాలని సూచించారు.ఎస్ ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి మార్గానికి దోహదపడే పథకాలు చాలా ఉన్నాయని వాటిని అమలు చేయడమే మహనీయులకు మనమిచ్చే గౌరవమని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి సెమినార్ కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సెమినార్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ఓ.ఎస్.డి డా. హరికాంత్, కన్వీనర్ డా.మనోహర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మైనారిటీ సెల్ సంచాలకులు డా.ఉమేరా తస్లీమ్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ సరసిజా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి అబ్రరూల్ బకి, ఆచార్య వరప్రసాద్, డా. రంగప్రసాద్, డా. శ్రీవాణి, డా. మునావర్, అధ్యాపకులు డా. జోసెఫ్ డా. తిరుపతి, డా. విజయకుమార్, డా. రవికుమార్, డా. రాజు, డా. యశ్వంతరావు, డా. ప్రసాద్, హరికృష్ణ, నరసింహ చారి పాల్గొన్నారు.




# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

కాసరావుపేట: ఏప్రిల్.13(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రేపు జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి క్షరాభిషేకంతో శుద్ధి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్ల సుధాకర్ చింతల. బి జె వై ఎం మండల అధ్యక్షుడు చల్ల జితేందర్ రెడ్డి బూత్ అధ్యక్షుడు విజయ్ సీనియర్ నాయకులు ముష్టం శ్రీనివాస్ వికాస్ అశోక్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖని లో ఘనంగా త్రిలింగేశ్వరునికి రుద్రాభిషేకం



గోదావరిఖని,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): రామగుండంకార్పొరేషన్ జనగామలోని ప్రసిద్ధ దేవాలయం త్రిలింగేశ్వరస్వామి దేవాలయంలో రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు ప్రత్యేక పుజలు,పె నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్,దంపతులు,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,సోదరుడు శీను బాబు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దతామని హామీ ఇచ్చారు.

# రాజ్యాంగ సంరక్షనే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

కొనరావుపేట: ఏప్రిల్. 13(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని పల్లిమక్తా నాగారం గ్రామాలలో భారత్ జూడో యాత్రను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం



గడుపుకోవడమే బీజేపీ ధ్యేయం అని అన్నారు అలాగేబీజేపీ కుట్రలను ఎండగట్టడానికి రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.రాజ్యాంగాన్ని మార్చాలన్న కుట్రలను రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్ర తో విఫలం చేసాడని పేర్కొన్నాడు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర నిర్వహించి బీజేపీ కుట్రలను ప్రజలకు వివరించారు. ఆ యాత్రతో బీజేపీ 200సీట్లకే పరిమితం అయ్యింది.కాంగ్రెస్ పార్టీ పోరాటాలతోనే నాడు దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గడ్డం నర్సయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, %ఖఎ% చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చేర్మెన్ ప్రభాకర్ డైరెక్టర్ లు నాగభూషణం, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న నాలుక సత్యం గొట్టె రుక్మిణి కర్రోళ్ల భాస్కర్ గ్రామ అధ్యక్షులు మ్యాకల స్వామి చిద్రవేణి ప్రభాకర్, అంజయ్య శంకర్ బాలు అతికం శ్రీనివాస్, దేవరాజు సంజీవ్ శ్రీనివాస్ నారాయణ విజయ్ దేవయ్య శ్రీనివాస్,సదానందం, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ పోస్టల్ యూనియన్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**- ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంబిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి):** భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి, పోస్ట్‌మాన్ , ఎమ్.టి.ఎస్ విభాగాలకు సంబంధించిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ల నూతన కార్యవర్గాన్ని కరీంనగర్ ప్రధాన పోస్టాఫీస్ లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి బిఎంఎస్ విశ్వసనీయ వేదికగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఉద్యోగి తన పనిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోస్టల్ సూపర్వైజర్ అసోసియేషన్ ఆర్ఆర్ కార్యదర్శి కె.వి. పవన్‌కుమార్ మాట్లాడుతూ బీఎంఎస్ లో చేరడం ఉద్యోగుల భవిష్యత్‌కు దోహదపడుతుందని, సంఘ బలమే హక్కుల సాధనకు మార్గమన్నారు. ఉద్యోగులు ఐక్యంగా నిలబడితే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గ్రూప్ సి డివిజన్ అధ్యక్షునిగా పంగ అంజయ్య, ఉపాధ్యక్షునిగా బైరి ప్రదీప్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సకినాల అనిల్‌కుమార్,




కార్యదర్శిగా నాగుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా పి రమేష్, రాజమల్లు , సంఘటన కార్యదర్శిగా జంపాల సాయిక్రిష్ణ లను, భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ – పోస్ట్ మాన్ , ఎమ్ టి ఎస్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షునిగా దాడి మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మిట్టపల్లి సదయ్య, కార్యదర్శిగా ఓరుగంటి విష్ణువర్ధన్, సహాయ కార్యదర్శిగా చౌహాన్ లఖన్, కోశాధికారిగా రేగుల రాజ్ కుమార్ లని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**

**జమ్మికుంట, ఏప్రిల్13( ప్రజాజ్యోతి ):** జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము అధికారులను కోరారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రాము మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే ఇక్కడ కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పండించిన పంట గ్రామాల్లో స్థలాలు లేకపోవడం వలన దళారులకు అమ్మికొని రైతులు నష్టపోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు



చెయ్యాలని, వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా మట్టల ఆదివారం వేడుకలు

**సాంస్కృతిక నృత్యాలతో అలరించిన చిన్నారులు-ఆకట్టుకున్న ఏసుక్రీస్తు బోధనలు**

**(ప్రజాజ్యోతి), ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ ,13:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐపీసీ యంగ్ హోలీ టీం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు కల్వరిసిలువలో మరణించక ముందు యెరూషలేము పట్టణానికి విజయోత్సవ ర్యాలీగా గాడిదపై కూర్చొని వెళ్లారని.. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళిని ఎంతగా ప్రభావితం చేశాయో పాస్టర్ డేవిడ్ రాజ్ భక్తులకు వివరించారు.. ఈ సందర్భంగా ఐపీసీ యంగ్ హోలీ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలను చిన్నారులు చేసి అలరించారు.. కొబ్బరి ఈత ఖర్జూర మట్టలు, చేత పట్టుకొని నృత్యాలు చేస్తూ మట్టల ఆదివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం పాస్టర్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ... ప్రజలు చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని బానిస బ్రతుకును వదిలి స్వతంత్రంగా జీవించాలని




ఏసుక్రీస్తు మానవుల పాపాన్ని తొలగించడానికి ఈ లోకానికి వచ్చారని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఐపిసి యంగ్ హోలీ టీం సభ్యులు, క్రైస్తవ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదములు తెలిపిన ఆలయ ఈఓ, చేర్మెన్

**ధర్మపురి (ఏప్రిల్ 13)ప్రజా జ్యోతి :**హనుమాన్ జయంతి సందర్భంగా చాలామంది భక్తులు జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరిలో స్నానం చేసి వారి బట్టలను గోదావరిలో వేయడం జరిగింది.వాటిని మున్సిపల్ సిబ్బంది సహకారంతో శనివారం, ఆదివారం రోజు నీళ్లలో వేసిన బట్టలను, ఫోటోలను తీసి కుప్ప వేయడమైనది.వాటిని సోమవారం జెసిపి ద్వారా ట్రాక్టర్లలో అక్కడి నుండి పంపించడం జరుగుతుందని అదేవిధంగా భక్తులు స్నానం చేయడానికి షవర్లకు సంబంధించి రిపేర్ చేసి స్నానం చేయడానికి సౌకర్యం చేయడం జరిగింది.మున్సిపల్ సిబ్బందికి,





సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ కి, మున్సిపల్ కమిషనర్ కి ఈ సందర్భంగా తమ పక్షాన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ధర్మపురి,ఆలయం చైర్మన్‌జక్కు రవీందర్,పాలక మండలి సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ కార్యవర్గం

**చొప్పదండి, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు ఆధ్వర్యంలో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు.స్థానిక అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో జరిగిన సమావేశంలో సంఘ సభ్యులు తమకార్యవర్గాన్ని ్నకున్నారు.పట్టణ అధ్యక్షులుగావడ్లూరి శ్రీనివాస్‌పట్టణ ప్రధాన కార్యదర్శిగా కొత్తపెల్లి చింటూ ఉపాధ్యక్షులుగా కనకం శ్రీనివాస్,లింగంపల్లి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా సోమిడీ అభిషేక్ కొత్తూరీ ప్రేమ్ కుమార్ దీకొండ హరీష్ ఇరుగురాల భూమేష్ కొత్తూరి నరేందర్ పెద్దెల్లి అనిల్ కుమార సంస్కృతికకార్యదర్శిగాకల్లేపల్లి అనిల్ కుమార్ కోశాధికారిగాకొత్తూరి దినేష్ ప్రచార కార్యదర్శిగాపెద్దెల్లి జగదీష్ కల్లేపల్లి ఉదయ్ కల్లెపల్లి రిషిపోగుల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**చొప్పదండి, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం బీసీ కాలనీకి చెందిన గాజుల కనకలక్ష్మి (55) శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై మామిడాల సురేందర్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు తమ తల్లిని చంపి మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకుపోయారని కూతురు నాగమణి ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



# ఘనంగా పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పూర్వ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు**

**కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు**




**ధర్మపురి(ఏప్రిల్ 13)ప్రజా జ్యోతి :**జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక శ్రీ వాణీ విద్యాలయం ఉన్నత పాఠశాల ఆవరణ యందు ఆది వారం రోజు ఉదయం వేళలో ఉన్నత పాఠశాల నందు విద్యను అభ్యసించిన 2004 – 2005వ సంవత్సరం నకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమ నిర్వహణ శుభ సందర్భంగా పాఠశాల యజమాన్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యాను అభ్యసించి వారు ఉన్నత స్థానంలో ఉండడం తమకు ఎంతో గర్వ కారణం అని 2004 – 2005వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఇరవై సంవత్సరాల తర్వాత నేడు పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లను ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం లతో ప్రారంభించి, ఆనాటి తమ మధుర స్మృతులను నెమరు వేసుకోవడం జీవితంలో మరచి పోలేని అనుభూతి అని వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.కార్యక్రమ తధానంతరం పాఠశాల యాజమాన్యం గట్ల శ్రీనివాస్, సంఘన భట్ల దినేష్, అక్కెన పెల్లి శ్రీనివాస్, సంఘన భట్ల దత్తాత్రి లతో పాటు, సబ్జెక్ట్ వారిగా భోదించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం లను తీసుకున్నారు. చాలా కాలం తర్వాత మళ్లీ చిన్న పిల్లల లాగా మారి తరగతి గది జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాట లతో ఆడి పాడి ఎంతో ఆనందంగా తమ సంతోషం లను వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావు 26వ వర్ధంతి వేడుకలు

**ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తి శ్రీపాదరావు**

**జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ**



**ముత్తారం ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** మండలంలో కేసనపల్లి గ్రామ%శీ%లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు హాజరై మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు, రాష్ట్రానికి మరియు మన మంథని నియోజకవర్గానికి చేసిన సేవలు మరుపురాని చిహ్నాలుగా నిలిచిపోయాయని అన్నారు. దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్ర వేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి దుదిల్ల శ్రీపాదరావు, ఆనాటి రోజులలో యువకులకు విద్య ఉపాధి అవకాశాలపై శ్రద్ధ వహించే వ్యక్తి ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. శ్రీపాదరావు ఆశయలకనుగుణంగా ప్రతి నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి ఏ ఎస్ సి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మహిళా మండల అధ్యక్షులు గోవిందుల పద్మ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ షాషా, మాజీ సర్పంచ్ సిరికొండ బకారావు, అన్ని గ్రామాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాడీ ఫ్రీజర్ అందజేత..

**- కుటుంబకులను కడసారి చూడలేకపోతున్నాం - కష్టం ఉంటే గల్ఫ్ కార్మికుల సంఘానికి తెలపండి**

**- మా వంతు సహాయం అందించి అండగా ఉంటాం - గల్ఫ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు పెనుకుల అశోక్**



**మల్లాపూర్ ఏప్రిల్ 13,ప్రజాజ్యోతి:** పరాయి దేశానికి వలస వెళ్లిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే కడసారి కుటుంబ సభ్యులను చూసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని గల్ఫ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు పెనుకుల అశోక్ పేర్కొన్నారు. మండలంలోని వేంపల్లి,వెంకటరావుపేట గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంఘ సభ్యులు మరణించిన వారి డెడ్ బాడీని రెండు,మూడు రోజులు ఉండే విధంగా బాడీ ఫ్రీజర్ ఏర్పాటు చేసుకోవాలన్న గొప్ప సంకల్పంతో పరాయి దేశం వలస వెళ్లిన కార్మికులు రెండు గ్రామాల పెద్దల నుండి విరాళాలు సేకరించి బాడీ ఫ్రీజర్ ని కొనుగోలు చేసి రెండు గ్రామాలకు అందించారు. ఈ సందర్భంగా పెనుకల అశోక్ మాట్లాడుతూ బాడీ ఫ్రీజర్ గల్ఫ్ కార్ఫికల్ సంఘం ఆధ్వర్యంలో ఓపెనింగ్ చేసి రెండు గ్రామాల ప్రజలకి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎన్నో కార్యక్రమాలలో గల్ఫ్ కార్మికులు రెండు గ్రామాలకి చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. మునుముందు కూడా కష్టమని తెలిస్తే తాము చేసిన కష్టంలో ఒక్క రూపాయి అయినా ఇవ్వడానికి గల్ఫ్ కార్మికులు ముందున్నారని తెలిపారు. భవిష్యత్తులో పరాయి దేశంలో ఉన్న గల్ఫ్ కార్మికులకి ఏ ఆపద వచ్చినా వారికి అండగా ఉంటామని గ్రామ అభివృద్ధికి గ్రామంలో ఉన్నటువంటి యువకులకు కావలసిన ఉపాధికి సంబంధించిన శిక్షణ ఇచ్చే బాధ్యత కూడా తీసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ సంఘం అధ్యక్షుడు పెనుకుల అశోక్, ప్రసాద్, మహేష్,నారాయణ గౌడ్, పోతు. రఘు,గుగ్లావత్ శ్రీకాంత్,మాచర్ల శ్రీను, రఘుపతి,శ్రీమాన్. రవీందర్ చారి,రోడ్డు. రాజశేఖర్, వేల్పుల రాజేందర్,కండేలా వేంకటి,ఆకుల సతీష్,విశాల్, శ్రీనివాస్, మల్లేష్, నరేందర్, తిరుపతిబాపు, అన్నపు వెంకటేష్,మల్లేష్ సౌదీ,అది రెడ్డి,ఎండి హబ్బీ,భూమేశ్వర్, చంద్రయ్య,రహేమ్, రాజేష్, ప్రవీణ్,పెనుకుల నరేష్,రవి, వేల్పుల మహేష్,సంద స్వామి, నాయకులు బిట్ల నరేష్, కొడిమ్యాల రవి, మచర్ల దశ రెడ్డి రాజేందర్,మీనుగు చందు, బైన ప్రశాంత్,నూనె వంశీ,వేముల నరేష్,ఆర్ఎంపీ శేఖర్,ఏఎన్ఎమ్ కోమల,మానస,సుజాత,సుమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రం కి చెందిన సామాజిక కార్యకర్త యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజెపి నేత కామణి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అనాధలకు భిక్షుటన చేసేవారికి అన్న దానం చేపట్టారు. స్థానిక బస్టాండ్ లో ప్రయాణికులకు చల్ల పాకెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. తుమ్మ రాజ్ కుమార్ స్థానికంగా ఉన్న నిరుపేద తండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా తన మిత్రులు రక్తదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులతోపాటు రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

# తిరుమలకు తరలివెళ్లిన

## -సేవాదళ్ సభ్యులు




**చొప్పదండి, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** తిరుమలలో శ్రీవారి సేవకై టీటీడీ పిలుపుమేరకు చొప్పదండి శ్రీ జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆదివారం తరలి వెళ్లారు. సేవాదళ్ ప్రధాన సభ్యురాలు దండే రమాదేవిరవీందర్ మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి శ్రీవారి సేవకై మూడు బ్యాచులు తరలి వెళ్లాయని చెప్పారు. ఒక్క బ్యాచ్ కి 15 మంది చొప్పున మొత్తం 45 మంది శ్రీవారి సేవలో తరించారని పేర్కొన్నారు. గుర్రం ఆనంద్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జి రమాదేవి, బి విజయ, ఎం విజయ, పి రమాదేవి, సిహెచ్ సరళ, ఎం కనకలక్ష్మి, సిహెచ్ భాగ్య, కే జ్ఞానేశ్వరి, బి సిద్ధార్థ రమాదేవి తదితరులు బయలుదేరి వెళ్లారు.

# లంబాడిపల్లెలో కళాకారుల ఆధ్వర్యంలో మహాఅన్నదానం ఏర్పాటు

**ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన**

**మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట**

**శ్రీరాములవారి పట్టాభిషేకం, సీత స్వయంవరం,రావణ వేద సన్నివేశంలో అద్భుత ప్రదర్శన**



**చిగురుమామిడి ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో శ్రీ వీరాంజనేయ కళాబృందం కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గ్రామ ప్రజలకు మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరామ నావమిని పండుగను పురస్కరించుకొని మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకునే విషయం తెలిసిందే. మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వ్యధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీరాముడి వేషధారణలో చందబోయిన సంపత్ యాదవ్, దశరథుడి వేషధారణలో చందబోయిన మల్లయ్య, లక్ష్మణుడి వేషధారణలో చందబోయిన శ్రీనివాస్,నక్క ఓదెలు సీత పాత్రలో తదితరులు తమ వేషధారణతో ఆకట్టుకున్నారు. దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలను చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం అధ్యక్షుడు గోనెల తిరుపతి,కార్యదర్శి మోరపల్లి సంపత్ రెడ్డి,చందబోయిన సంపత్ యాదవ్,నక్క ఓదెలు, చందబోయిన శ్రీనివాస్,చందబోయిన మల్లయ్య, చందబోయిన బాలయ్య, పింగిడి సంపత్ రెడ్డి నాగరాజు, పింగిలి అభిలాష్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, సామంతుల రమేష్, కాటం హనుమంత రెడ్డి, కయ్యం రవీందర్,జీల రేవంత్, బండారుపల్లి వెంకటేశం,నక్క ఓదెలు యాదవ్,అశోక్,హన్మడ్ల కనకా రెడ్డి, జంగా రమణారెడ్డి, నల్లల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని తమ తమ పాత్రల్లో జీవించారు.